విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 7 జనవరి 2024 8పేజీలు

ఎస్మాను ఉపసంహరించుకోవాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఐ హరినాద్ రెడ్డి

అంగన్వాడి సమ్మె విచ్ఛిన్నం కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 2 ను తీసుకువచ్చి అంగన్వాడి కార్మికులపై ఎస్మా ప్రయోగిస్తామని ప్రకటించడం చాలా దుర్మార్గమన్నారు. వెంటనే ఉపసంహరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఐ హరినాద్ రెడ్డి డిమాండ్ చేశారు. గత 26 రోజులుగా రాష్ట్రంలో 1 లక్ష 6 వేల మంది అంగన్వాడీ కార్మికులు సమ్మె బాట పట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు దపాలు చర్చలు జరిపిన చర్చలు విఫలమయ్యాయి రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులను, పోలీసులను, ఐసిడిఎస్ అధికారులను, జిల్లా కలెక్టర్లను ప్రయోగించి బెదిరింపు చర్యలకు పూనుకున్న అంగన్వాడీ కార్మికులు మొక్కవోని దీక్షతో సమ్మెను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. వారికి ఏఐటియుసి, సీపీఐ అభినందనలు తెలియజేస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాద్ రెడ్డి అన్నారు.

వార్త మెయిన్‌లో

ఆశీర్వదించారు... సేవచేస్తున్నా

అవ్వతాతల దీవెనలు భగవంతుని దీవెనలు: మంత్రి ఆర్కేరోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగిరి నియోజకవర్గంలోని ఓటుతో ఆశీర్వదించినందునే నేడు మంత్రిగా ఉన్నానని మీకు సేవచేసే అవకాశం లభించిందని పర్యాటక, సాసంస్కృతిక, యువజనసర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. శనివారం తన క్యాంప్ కార్యాల యం వద్ద నేత్రవైద్యశిబిరంలో కంటి ఆపరేషన్లు చేసుకున్న వారిని పేరుపేరునా పలకరించి ఇక ఎలాంటి సమస్య ఉండదని కంటి చూపు బాగా కనబడుతుందని వైద్యులతో కలిసి భరోసా ఇచ్చారు. అందరికీ తన నివాసం వద్దే భోజనం పెట్టి వారిని ఇళ్లకు పంపించారు. ఈ సందర్భంగా ఉచిత ఆపరేషన్ చేసుకున్న అవ్వతాతలు బావోద్వేగానికి లోనై మాట్లాడుతూ మా ఇంటి బిడ్డలా ఆదుకుంటున్నారని వృద్ధాప్య దశలో చేసిన మేలు ఎన్నటికీ మరువలేనిదని ప్రశంసించారు. ఆపరేషన్ చేసుకున్నవారు ఎక్కువగా మాట్లాడకూడదని, కంటనీరు పెట్టకూ డదని, తమలపాకులు, చెక్కలు లాంటివి నమలకూడదని సూచించారు. తాను నేడు సేవచేస్తు న్నానంటే అది ఓటుతో మీరు ఇచ్చిన ఆశీర్వాదమే అన్నారు. రెండు సార్లు నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతోనే మంత్రినయ్యానని అన్నారు. పదిమందికి సేవచేసే అవకాశం కొందరికే దక్కుతుందని ఆ కొంత మందిలో తానున్నందుకు గర్వపడుతున్నానన్నారు. గడప గడపకు వెళ్లిన సమయంలో కంటిచూపు మందగించి వారి పనులు వారు చేసుకోలేని వృద్ధుల పరిస్థితిని గమనించడం జరిగిందని. సుదూర ప్రాంతాలకు వెళ్లి ఆపరేషన్ చేసుకోలేరని వారికి సహకారం అందించాలని శంకరనేత్రాలయా వారిని పలుమార్లు సంప్రదించి పట్టుబట్టి నగరికి రెండు సార్లు రప్పించడం జరిగిందన్నారు. కనిపించని ప్రపంచాన్ని కనిపించేలా చేసే నేత్రదానం నా ద్వారా చేయించిన కలియుగ దైవం వెంకటేశ్వరునికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. కంటి చూపునిచ్చావంటూ ఆప్యాయంగా అవ్వతాతలు ఇచ్చే దీవెన భగవంతుడు ఇచ్చిన దీవెనగానే భావిస్తున్నానన్నారు. నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న వైద్యశిబిరంలో 520 మందికి ఇప్పటి వరకు పరీక్షలు నిర్వహించగా 120 మందిని ఆపరేషన్ నిమిత్తం ఎంపిక చేశారని వారిలో కంటి పొర సమస్య ఉన్న 58 మందికి చికిత్స జరిగిన ప్రాంతంలోనే శంకరనేత్రాలయకు చెందిన ప్రఖ్యాత కంటివైద్య నిపుణులు శంకర్, గజేంద్ర నొప్పి లేకుండా, కుట్లు లేకుండా అత్యధునిక పద్ధతిలో రెండు గంటల వ్యవధిలోనే ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. ఐవోఎల్ లెన్స్, కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందించారు. మధ్యాహ్నం అందరికీ మంత్రి నివాసం వద్దే భోజన సౌకర్యం కల్పించారు.

ఏఐటియుసిలోకి విద్యుత్ ఎంప్లాయిస్ అండ్ కాంటాక్ట్ కార్మికులు చేరిక

విశాలాంధ్ర-తిరుపతి: శనివారం తిరుపతి బైరాగి పట్టెడ లో ఎస్పీడీసీఎల్ పరిధిలో గల విద్యుత్ ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటియుసి లో చేరడం జరిగిందని జిల్లా కార్యాలయంలో వారితో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు జయమని అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శులు సిహెచ్ శివకుమార్ ఉదయ్‌కుమార్‌నాయకులుమహేంద్రలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్పీడీసీఎల్ పరిధిలో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాళ్ళ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేసే సంఘం కార్మికుల సమస్యల పరిష్కారంలో అగ్రగామిగా ఉండే సంఘం ఏఐటియుసి అని భావించి మీరు ఏఐటీయుసి లో చేరుతున్నందుకు మిమ్మల్ని అందరిని సాధనంగాస్వాగతంపలుకుతున్నామనివారుఅన్నారు. ఈ కార్యక్రమంలో

విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు జయమని ఆధ్వర్యంలో ఏఐటియుసి లో 25 మంది చేరిన విద్యుత్ ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు. చెంగల్ రాయులు, గుణశేఖర్ ,యుగంధర్ , మేఘనాథ్,.వారధి ,ప్రతాప్,.దాము .గజ .రుద్రయ్య .సునీల్ కార్తీక్ ,దామురాజు ,మోహన్ .తేజ దేవరాజ్..అర్జున్..దాము. గౌతమ్ .ముత్తు.సాయి చరణ్..ఇమ్మాన్ యేలు. మొదలగు వారు చేరడం జరిగింది.

రైతు సంఘం రాష్ట్ర సభలకు తరలిరండి

8లో

కార్మికుల పట్ల ప్రభుత్వం

మొండి వైఖరిని విడనాడాలి

ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు

మున్సిపల్ కార్మికులు వినూత్న నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ్యం కార్మికులు ఇంజనీర్ విభాగం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వేతనం పెంచాలని ,ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర సమస్యలపై నాలుగు రోజులుగా నిరవధికంగా సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో శనివారం కార్మికులు వినూత్న నిరసన చేపట్టారు ఈ సందర్భంగా 4 వ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతూ మున్సిపల్, అంగన్వాడి ,సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సమస్యలను పరిష్కరించకుండా మొద్దు నిద్ర పోతున్నట్టు నటిస్తు కార్మిక, ఉద్యోగ వర్గాన్ని దగా చేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా మున్సిపల్ కార్మికులు ఒంటి కాళ్లతో నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని ఇది మంచి పద్ధతి కాదని రాష్ట్రవ్యాప్తంగా కరోనా వైరస్ ప్రబలతున్న సందర్భంలో ఐదు కోట్ల మంది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ అనారోగ్య భారీ పడకుండా సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని హెచ్చరించారు కొంతమంది అధికారులు ఉన్నత అధికారుల దగ్గర మెప్పులు పొందడానికి సమ్మెను నిర్వీర్యం చేయడానికి కార్మికుల మధ్యలో చిచ్చు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అలాంటి చర్యలు వెంటనే మానుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర్ కార్యదర్శి దాసరి చంద్ర ,ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె రమా దేవి, ఏఐటీయూసీ నాయకులు వి సి గోపీనాథ్ ,కే.మని,పి.రఘు , బాలాజీ రావు పాల్గొని మద్దతు తెలిపారు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసు ,జయశంకర్, సురేష్, వినాయక ,సుగుణ, ఈశ్వర్, రమణి, చిత్ర, సుబ్రహ్మణ్యం ,సుభాషిని ,సామెల్, శోభన్ బాబు, సుకన్య,

2ాలో

మొండి వైఖరిని విడనాడాలి

(మొదటి పేజీ తరువాయి) వినాయక, వినోద్ కుమార్ ,భాగ్యలక్ష్మి, పరదేశి, ప్రవీణ్ ,కస్తూరి , మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం యూనియన్ నాయకులు శరవణ, వెంకటేష్ ,జయ ప్రకాష్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు పార్లమెంట్ టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడుగా మే షాక్

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడిగా చిత్తూరు రూరల్ మండలానికి చెందిన మేషక్ ను నియమిస్తూ పార్లమెంట్ అధ్యక్షులు నాని ,ప్రధాన కార్యదర్శి కోదండ యాదవులు ఉత్తరంలో జారీ చేశారు. చిత్తూరు పార్లమెంట్ టిడిపి క్రిస్టియన్ సెల్ కమిటీలో 23 మందికి అవకాశం కల్పించారు. ఇందులో ఉపాధ్యక్షులుగా గిరిబాబు ,జాన్ ముగేష్ నియమించగా కార్యదర్శిగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ చెందిన రజినీకాంత్ నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు . ఈ కమిటీని చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాని, దొరబాబు, చంద్ర ప్రకాష్, సురేంద్ర కుమార్, కోదండ యాదవ్ ,మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలకు టిడిపి సంఘీభావం

విశాలాంధ్ర- చిత్తూరు: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత కొద్దిరోజులుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు, అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న దీక్షలకు టిడిపి నేతలు సంఘీభావం తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న నిరసన దీక్ష కార్యక్రమాల్లో టిడిపి నేతలు పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు దొరబాబు చంద్రప్రకాష్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలతో పాటు ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మోహన్ రాజ్ సప్తగిరి ప్రసాద్ తదితర నేతలతో పాటు వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

శ్రీ తిరుమలనంబి చెంతకు శ్రీ మలయప్పస్వామివారు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు శనివారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీ తిరుమలనంబి ఆలయం చెంతకు వేంచేపు చేశారు. ప్రతి ఏడాదీ "తన్నీరముదు" ఉత్సవం మరుసటిరోజు ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా శ్రీ తిరుమలనంబివారికి మేల్‌చాట్ శేషవస్త్రాన్ని సమర్పించారు. శ్రీవైష్ణవ భక్తాగ్రేసరుడు, శ్రీవేంకటేశ్వరుని సేవలో తన జీవితాన్ని అర్పించిన మహనీయుడు శ్రీతిరుమలనంబి. వీరు సాక్షాత్తు శ్రీ భగవత్ రామానుజాచార్యులవారికి మేన మామ. ఈ కార్యక్రమంలో తిరుమల జీయంగార్లు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

మామిడి సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు

విశాలాంధ్ర- పులిచెర్ల- కల్లూరు:- మామిడి సాగులో యాజమాన్య పద్ధతుల పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చునని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి అన్నారు. పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పులిచెర్ల, రొంపిచర్ల మండలాలకు చెందిన మామిడి రైతులకు పంట సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో శాస్త్రవేత్తలు మామిడిలో పూత పిన్ని దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నాణ్యమైన దిగుబడి కి అనుచరించవలసిన ఎరువులు, మందులు పిచికారి విధానం గురించి వివరించారు. ఉద్యానవన శాఖ అధికారి సంతోషి కుమార్ మాట్లాడుతూ మామిడి రైతులు శాస్త్రవేత్తలు అధికారుల సూచనలు పాటించి నాణ్యమైన దిగుబడులు పొందాలని కోరారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై మంజూరు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ సమావేశంలో ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, రొంపిచర్ల జడ్పిటిసి రెడ్డి ఈశ్వర్ రెడ్డి ,ఏవో శ్రీనివాసులు ,ఆర్ బి కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000 వేలు ఇవ్వాలి

నగరిలో రెండవ రోజు కొనసాగుతున్న మున్సిపల్ కార్మికులు సమ్మె ఏఐటియుసి నాయకులు వెలన్ బాషా డిమాండ్ డిమాండ్

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : నగిరి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈరోజు నుంచి నగరిలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళ అదుక్షతనజరుగుతున్నది.ఈ సమ్మెలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటిసి నాయకులు వెలన్ భాష మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనంఇవ్వాలి,, మున్సిపల్ కార్మికుల ఉద్యోగాలు క్రమబద్దీక రణ చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఇప్పటివరకు ఇస్తున్న 6000 రూపాయలు హెల్త్ అలవెన్సోతో పాటు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి, మున్సిపల్ కార్మికులలో ఒకరు చనిపోతే అదే ఉద్యోగాన్ని అదే కుటుంబాల ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు మున్సిపల్ సమ్మె కొనసాగుతుందని కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలకు మేటర్నరీ లీవ్ ఇవ్వాలని సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మున్సిపల్ కార్మికులకు రాజకీయ వేధింపులు మానుకోవాలని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఈ కార్యక్రమంలో, ఏఐటియుసి సీనియర్ నాయకులువేలన్ బాషా రూపకుమర్విజయ్ కుమార్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి ఇమండలం రాము సతీష్ మురుగమ్మ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

గోదారమ్మ కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర – కార్వేటినగరం: మండల పరిధిలోని అన్నూరు గ్రామానికి చెందిన సింగిల్విండో అధ్యక్షుడు వి.లోకనాథరెడ్డి తల్లి గోదారమ్మ(85) కొన్నా ళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది. సమాచారం అందుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి గ్రామానికి వెళ్లి గోదావరమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అలాగే ఎంపీపీ లతబాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు, మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మలు, జేసీఎస్ కన్వీనర్ పురంధర్, లోకనాథనాయుడు కూడా నివాళ్లు అర్పించిన వారిలో ఉన్నారు. అనంతరం మంత్రి గోదావరమ్మ కటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట పలువురు సర్పంచ్లు. ఎంపీటీసీ ఉన్నారు.

అంగన్వాడీలను వీధి పాలు చేసిన జగన్ : సిఐటియు

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : అంగన్వాడీల సమ్మె సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్నది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను వీధిపాలు చేయడం దారుణమన్నారు అందుకు ఈరోజు అంగన్వాడి వర్కులందరూ అంబేద్కర్ సర్కిల్ వద్ద నడిరోడ్లో భోజనాలు చేయడం జరిగినది దీనికన్నా సిగ్గుచేటు వేరేది లేదన్నారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిష్కరించేది పోయి ఈరోజు ఒక గంటకు జీవో నెంబర్ రెండు ని తీసుకొచ్చి విధులకు హాజరు కావాలని బెదిరింపులు చేయడం కాదన్నారు ఆ జీవోలను సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లకు ఇచ్చారు దాని వెంటనే ఆ జీవన కాల్చడం జరిగినది. ఇట్లాంటి భయపడేది లేదని జీవోలకు అంగన్వాడి లు భయపడేది లేదని మా సమస్యలు పరిష్కరింత వరకు పోరాటం ఆగదని మా సమ్మెను కొనసాగి స్తామన్నారు ఈ కార్యక్రమంలో విజయ కుమారి మోహన్ లక్ష్మి, హైమావతి అన్న పూర్ణ, లలిత రాధా పద్మజా గంగులమ్మ, కృష్ణవేణి ప్రమీల పాల్గొన్నారు.

తిరుమల టూటౌన్ సిఐగా సత్యనారాయణ

విశాలాంధ్ర - తిరుపతి :తిరుమల టూటౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సత్యనారా యణ శనివారం భాధ్య తలు చేపట్టారు. కర్నూల్ జిల్లాలో విఆర్ ఉన్న సత్య నారాయణకు తిరుమల టూటౌన్‌కు పోస్టింగ్ ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని చెంత సేవాభావంతో అటు భక్తులకు ఇటు స్థానిక ప్రజలకు సేవలందిస్తానని తెలిపారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న సిఐ చంద్రశేఖర్ ను రాష్ట్రప్రభుత్వం విజిలెన్స్ శాఖకు బదిలీ చేసింది.

ఫించన్లు పంపిణీ చేయక పోవడం బాధాకరం

- కన్నావరం హరిబాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సామాజిక భద్రత ఫించన్లు సకాలంలో పంపిణీ చేయక పోవడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ గాండ్ల,తెలికుల రాష్ట్ర సాధికారిక కమిటీ సభ్యులు కన్నావరం హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెలలో ఇప్పటికే ఆరు రోజులు గడచి పోయినా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో లబ్ధిదారులకు సామాజిక భద్రత ఫించన్లు పంపిణీ చేయలేదన్నారు. ఈ కారణంగా వృద్ధులు, వితంతువులు, ప్రత్యేక ప్రతిభావంతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలా మంది ఫించను సొమ్ముతో జీవనం గడుపుతున్నారని కన్నావరం హరిబాబు తెలిపారు. ఇలాంటి వారికి సకాలంలో ఫించను అందించక పోతే వారి జీవనం ఎలా గడవాలని ఆయన ప్రశ్నించారు. శ్రీకాళహస్తిలో శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి అందుబాటులో లేరనే సాకుతో ఫించన్లు పంపిణీ ఆలస్యం చేయడం న్యాయం కాదన్నారు. సామాజిక భద్రత ఫించను కూడా రాజకీయ ప్రచారానికి వాడుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ముందు ఫించను పెంచి తామేదో గొప్ప పని చేసినట్లు అధికార పార్టీ నాయకులు డంబాలు పలుకుతున్నారన్నారు. జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ముందే ఫించను ఎందుకు పెంచలేదని కన్నావరం హరిబాబు ప్రశ్నించారు. అధికారులు ఇకనైనా స్పందించి లబ్ధిదారులకు సామాజిక భద్రత ఫించను వెంటనే పంపిణీ చేయాలని హరిబాబు డిమాండు చేశారు.

ఉచితంగా క్రీడా పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్ర ప్రభుత్వం వైయస్ జగన్మో హన్ రెడ్డి క్రీడ పరికరాలను కూడా క్రీడాకారులకు ఉచితంగా పంపి ణీ చేయడం ఆనందంగా ఉందని ముక్కరవాణి పల్లి సర్పంచ్ గుణవ తిలోకానందనాయుడు అన్నారు. శనివారం ముక్కరవాణి పల్లెలో యువకులకు క్రికెట్ పరికరాలను పంపిణి చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలు ఆడటంతో వారంతా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు క్రీడలకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పట్టాభిరెడ్డి, కార్యదర్శి వాసు,సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

మామిడి చెట్లు నరికేశారు... చర్యలు తీసుకోండి...!

----- పోలీసులను ఆశ్రయించిన మహిళా రైతు -----

విశాలాంధ్ర - చౌడేపల్లి : తన పొలంలోని మామిడి చెట్లను నరికి వేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు స్థానిక పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు బాధితురాలి కథనం మేరకు చౌడేపల్లి మం డలం దుర్గ సముద్రం పంచాయతీ కేతనపల్లికి చెందిన రెడ్డమ్మకు చారాల సమీపంలోని పూలపుకుంట వద్ద కొంతమేర పొలం ఉంది ఆ పొలంలో సంవత్సరం క్రితం 55 మామిడి చెట్లు నాటుకున్నానని ఆమె తెలిపింది అయితే తన సమీప బంధువులైన వెంకటం^మణ, బుజ్జి,ఇంద్రజ, ఇంధువతి , మురళి, శంకర, గార్లేయ, చిన్నాబ్బా, తాము ఎవరు లేని సమయంలో పొలంలోకి అక్రమంగా చొరబడి 55 మామిడి చెట్లను నరికేసారని రెడ్డమ్మ వాపోయింది తన చెట్లను నరికివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె స్థానిక పోలీసులను ఆశ్రయించింది.

హారతి పట్టి.. ఆత్మీయతను పంచి..!

-ప్రతి గడపలో సంక్షేమ వెలుగులు -వేమూరులో చెవిరెడ్డి లక్ష్మీ పర్యటన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును వివరిస్తూ.. ఇంకా చేయాల్సిన పనులను తెలుసుకుని పరిష్కారం చేస్తామని హామీ ఇస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ చేపట్టిన గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం విజయవంతంగా సాగింది. తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలో శనివారం గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. గత ఎన్నికల్లో తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్ల చూపిన ఆదరణకు కట్టుబడి నిరంతరం ప్రజల అవసరాలు తీర్చుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందజేశారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేయగా జనం నుంచి సానుకూలత వ్యక్తమైంది.కరోనా సమయంలో చేసిన మేలును తలుచుకున్న కొంత మంది మహిళలు, వయోవృద్ధులు తప్పకుండా చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని మాట ఇచ్చారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి, పెద్దల పట్ల గౌరవం కలిగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజా జీవితంలోకి వచ్చినందున అతన్ని అక్కున చేర్చుకుని ఆదరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్ ఏగా భరత్ గెలుపొందాలి

విశాలాంధ్ర - రామకుప్పం : రానున్న శాసనసభ ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గం నుండి శాసన సభ అభ్యర్థి గా పోటీ చేస్తున్న చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ గెలుపొందాలని మండల పరిధిలోని గోవిందపల్లి పంచాయతీ ఉన్సిగానిపల్లి కి చెందిన పలువురు మహిళలు ఓం శక్తి అమ్మవారి మాలధారణ తో శనివారం బయలుదేరి పొరుగు రాష్ట్రమైన తమిళనాడు మేల్ మలవత్తూరు లోని ఓం శక్తి అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో భరత్ ను అఖండ మెజారిటీతో గెలవాలని అమ్మ వారిని మొక్కు బడిగా చేసుకున్నామని పేర్కొన్నారు కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ లలిత మురుగేష్, మరియు పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ తోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ

చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర. ప్రజల భవిష్యత్తు ఆధారపడి ఉందని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలం రామక్రిష్ణాపురం గ్రామపంచాయతీ గొల్లపల్లి దళితవాడలో భవిష్యత్తు గ్యారంటీ ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలుచేయబోయే మహాశక్తి, అన్నదాత యువగళం ఇంటింటికి సురక్షిత మంచినీరు వంటి సూపర్ సిక్స్ పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షుడు డి.రవికుమార్ మాజీ ఎంపీటీసీ కోట గజపతి తెలుగుదేశం నాయకుడు చిన్నబ్బ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో జై కిసాన్.. జై భారత్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల నందు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా రైతు గొప్పదనాన్ని, విశిష్టతను విద్యార్థులు తెలుసుకొని, వారిని గౌరవించాలనే ఉద్దేశంతో 'జై కిసాన్.. జై భారత్' అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా విద్యార్థులకు రైతులు పడే కష్టాన్ని మాటలతో కాకుండా ప్రత్యక్షంగా చూస్తే బాగా అర్ధమవుతుందని వారిని దగ్గరలోని వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లడం జరిగిందని ప్రిన్సిపల్ ఎ.రూపాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతు, పల్లె పడుచుల వేషధారణలో పాల్గొన్నారు. రైతుల జీవనశైలిని నాలుగు గోడల మధ్య ఎంత వివరించినా అర్థం కాదని, అందుకే వారిని వ్యవసాయ క్షేత్రానికి తీసుకువచ్చి నేరుగా రైతు మాటలలోనే వారి శ్రమను, కష్టాన్ని, పంట పండించడంలో మెళకువలు తెలుసుకుంటారని ఈ విధంగా కార్యక్రమం రూపొందించినట్లుగా ఎ.జి.ఎం జి.సురేష్ తెలిపారు. విద్యార్థులు రైతు గొప్పదనాన్ని తెలుసుకొని, అన్నదాత సుఖీభవ అన్న పదానికి అర్థం తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా రైతును సత్కరించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ బాలాజీ, డీన్ సుబ్రమణ్యం, ఇన్‌ఛార్జిలు కల్పన, జానకీ, పూర్ణిమ, ఎఓ సురేష్ పాల్గొన్నారు.

భూదందాలు అపకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం: జనసేన

- అర్హులకు న్యాయం జరగలేదు.. నియోజకవర్గ యువత అధ్యక్షులు.గురుసాల కిషన్ చంద్

- తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రభుత్వం అమలు పరుస్తున్న భూముల క్రమబద్దీకరణ లో మండలంలో కొన్ని రెవెన్యూ గ్రామాల పరిధి లో కొందరు వైకాపా నాయకులు భూదందాలకు పాల్పడుతున్నారని, ఇలానే కొనసాగితే ఉద్యమం ఉధృతం చేస్తామని జనసేన జీడి నెల్లూరు నియోజకవర్గ బాధ్యు లు పొన్నా యుగుందర్ అన్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యా లయం వద్దకు ర్యాలీగా వచ్చి నిరసన చేపట్టారు. భూదందా కు వ్యతిరేకంగా నినా దాలు చేశారు. ఈసందర్భంగా యుగుందర్ మాట్లాడుతూ ఈ నియో జకవర్గం లో డిప్యూటీ సిఎం గా ఉన్న నారాయణస్వామి తాము అవినీతికి వ్యతిరేకం అని చెప్పుకుంటూ భూదందా చేస్తున్న తమ పార్టీ నేతల పై ఎందుకు దృష్టి సారించలేదని ప్రశ్నించారు.భూ అక్ర మాలకు పాల్పడిన వారిపై ఆయన ఎందుకు చర్యలు తీసుకోలే దన్నారు. పేదలకు వారి అనుభవము లోని భూములకు హక్కులు కల్పించే క్రమంలో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నార న్నారు. అనంతరం టిడిపి నియోజ కవర్గ యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గ పరిధిలో అన్ని చోట్లా అవినీతికి అడ్డాగా మారిపో యిందన్నారు. వైకాపా పాలపై ప్రజలు విసిగివేసారి పోయారని అన్నారు.వెదురుకుప్పం మండలంలో అర్హులైన వారందరికీ పట్టాలు,భూముల క్రమబద్దీకరణ చెయ్యాలని తాము కోరుతున్నట్లు తెలిపారు.

అయితే క్రమబద్దీకరన పేరుతో డబ్బులు వసూలు చేయడం,ఒకరి అనుభవము లో ఉన్న భూముల్ని మరొకరికి మార్పు చేసారరని ఆరోపించారు.కొందరు వైకాపా నాయకుల ఆగడాలు పై డిప్యుటీ సీఎం కట్టడి చేసి అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని కోరారు.కాగా డిప్యూటీ తహసిల్దార్ లు కోమల,జయంత్ కుమార్ లు కల్పించుకుని రెవెన్యూ పరంగా పొరపాట్లు జరిగివుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం నిరసన విరమించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లోకనాధ రెడ్డి, యతీశ్వర రెడ్డి,పురుషోత్తం, రాఘవ, చాణిక్య ప్రతాప్,గంగయ్య,చక్రి,ఆనంద రెడ్డి,చంద్రబాబు రెడ్డి,ఢిల్లీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్కుమార్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ రవికుమార్ కుటుంబ సభ్యులు శనివారం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో 3 వందల మందికి అన్నదానం చేపట్టారు. ఉదయం స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్నప్రసాదాలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం టీటీడీ ఆలయ అధికారి సురేష్కుమార్ మాటాడుతూ పేదలకు అన్నదానం చేయడం అభినందనీ యమన్నారు. ఇలా ప్రతి భక్తుడు ముందుకొచ్చి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రతి శుక్రవారం, శనివారంలోనే కాకుండా దాతల ఇష్టానుసారం రోజూ నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకోని తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత తహసీల్దార్ రవికుమార్ కుటుంబ సభ్యులు. టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

దళిత ఉద్యోగులపై ఉన్నతాధికారులు వేధింపులు మానుకోవాలి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో పనిచేస్తున్న దళిత ఉద్యోగులపై ఉన్నతాధికారులు వేధింపులు మానుకోవాలని చంద్రగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాటూరి మోహన్ , విశ్రాంత తహసిల్దార్ సుధాకరయ్య లు తెలిపారు. శనివారం స్థానిక పట్టణంలోని అంబేద్కర్ భవన్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత నాయకులు పత్రికా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు , సంఘమిత్రలు , వాలంటీర్లను ఉన్నతాధికారులు బెదిరించి వారి పరిధిలోని దళితులని అధికార పార్టీలో చేరేలా చేయాలని ఒత్తిడికి గురి చేస్తున్నారని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న దళితవాడలలో చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారన్నారు. అధికారం శాశ్వతం కాదని అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం ప్రభుత్వ అధికారులు ఇలా చేయడం తగదని హితవు పలికారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో తీవ్ర అన్యాయం చేసి దళితుల అభివృద్ధికై కేంద్రం ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులను దారి మల్లించి 27 దళిత స్కీములను రద్దు చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా దళితులపై దాడులు చేసి ఎందరినో పొట్టన పెట్టుకున్నారన్నారు. దళిత వాడల్లో తాగునీరు ,వీధిలైట్లు , మురుగునీటి కాలువల వంటి కనీస అవసరాలు కూడా తీర్చడం లేదని వైకాపా ప్రభుత్వం అంటేనే దళిత ద్రోహి ప్రభుత్వం అని ఇటువంటి పార్టీకి బుద్ధి చెప్పేందుకు దళితులందరు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దళితులకు బలవంతంగా మెడలో కండువాలు వేసినంత మాత్రాన వారు వైకాపాకు ఓట్లు వేస్తారనుకోవడం భ్రమేనని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టడం ఖాయమన్నారు. ఇకనైనా కింది స్థాయి ఉద్యోగులపై ఉన్నతాధికారులు వేధింపులు మానుకోవాలని లేదంటే తమ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బాబు, రాజా, దేవ సహాయం, సిద్దులు ,కిరణ్ , హరిబాబు , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జీతభత్యాలు పెంచమంటే ఎస్మా ప్రయోగిస్తారా

నల్ల రిబ్బన్లు కట్టుకొని మోకాళ్లపై నిరసన తెలిపిన అంగన్వాడీలు

విశాలాంధ్ర - చంద్రగిరి: అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 26వ రోజుకు చేరింది. అంగన్వాడి నిరవధిక సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 2 జారీ చేయటంపై అంగన్వాడిలు మండిపడుతున్నారు. జీతభత్యాలు పెంచమని న్యాయమైన డిమాండ్ చేస్తుంటే ఎస్మా ప్రయోగించడంపై తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు లొంగేది లేదని చావో రేవో తేల్చుకుంటామని అంగన్వాడిలు శనివారం చంద్రగిరి పట్టణంలో నల్ల రిబ్బన్లు కట్టుకొని మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. జీవో నెంబర్ రహ2 వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమ్మె 25వ రోజూ కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ, మోకాళ్లపై నిల్చుని అంగన్వాడీలు కార్యకర్తలు నిరసన తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్‌వాడీలకు తెలంగాణా కంటే రూ.1000 అదనంగా జీతాలు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాటమార్చారన్నారు. అంగన్‌వాడీల సమ్మెపై ముఖ్యమంత్రి స్పందించక పోవడం దారుణమన్నారు. తమ డిమాండ్లు పరిష్క రించకపోతే తమ సత్తా ఏమిటో చూపిస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ సంఘాల నాయకురాళ్ళు ప్రియదర్శిని, వాణిశ్రీ , నాగరాజ, సుభాషిని, హరిత , సిపిఎం నాయకురాలు లక్ష్మి పాల్గొన్నారు.

అదుపుతప్పిన ద్విచక్ర వాహనం వ్యక్తికి బలమైన గాయాలు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి నుండి పుంగనూరు జాతీయ రహదారి లోని గంగినాయన పల్లి గ్రామ సమీపానద్విచక్ర వాహనం అదుపుతప్పింది. ఈ సంఘటన లో కొత్త ఇండ్లు గ్రామానికి కి చెందిన మురళి(28) తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం ముందుభాగం నుజ్జు నుజ్జు మురళికి బలమైన గాయాలు స్థానికులు 108 సిబ్బంది తెలియపరచగా వారు సంఘటన స్థలానికి చేరుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చేర్చగా అక్కడ డాక్టర్లు పరిశీలించి అతని పరిస్థితి విషాదంగా ఉండడంతో మెరుగైనచికిత్స కోసం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కామ్రేడ్ ఓపి గుప్తా 12వ వర్ధంతి

విశాలాంధ్ర-తిరుపతి: కామ్రేడ్ ఓపి గుప్తా 12వ వర్ధంతి సందర్భంగా తిరుపతి నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసు నందు గుప్తా గారి ఫోటోకు సీనియర్ కామ్రేడ్ అయిన కామ్రేడ్ రాజగోపాల్ గారు మరియు ఏఐటీయూసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోవిందస్వామి పూలమాల వేసి ప్రసంగించడం జరిగినది కామ్రేడ్ గుప్తా గారు టెలికం మరియు పోస్టల్ ఉద్యోగస్తులకు ఎనలేని సేవ చేసి ఈరోజు పెన్షన్ పొందుతున్న అయిన వారందరూ కామెంట్ గుప్తా గారిని స్మరించుకుంటూ ఉండాలని కామ్రేడ్ గుప్తా గారు ముందు చూపు చర్యగా ఉద్యోగస్తులకు మరియు కార్మికులకు ప్రమోషన్ పాలసీగాన్ని ఉద్యోగ భద్రత మొదలగు అనేక సదుపాయాలు కల్పించిన ఘనత కామ్రేడ్ గుప్తా గారికి దక్కుతుందని చెప్పడం జరిగింది కామ్రేడ్ రాజగోపాల్ గారు పెన్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ మీరు మాట్లాడుతూ ఈరోజు క్యాజువల్ మజ్దూర్ అందరూ కూడా రెగ్యులర్ రెగ్యులరైజ్ అవుతున్నారంటే గుప్తా గారి ముందుచూపు సరి అని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమమునకు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ధనంజయుడు అధ్యక్షులు గుర్రప్ప గారు వెంకటసుబ్బయ్య రిటైర్డ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య సుధాకర్ కా కృష్ణయ్య ఇంకను మహిళా కార్మికులు పాల్గొనడం జరిగినది వీరందరికీ ఏఐటియుసి జిల్లా సమితి తరపున ప్రత్యేకమైన రెడ్ సెల్యూట్ తెలియజేయడం జరిగింది.

ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తొట్టంబేడు: జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని ధర్మరాజులస్వామి గుడి ఎదురుగా ఉన్న శ్రీచైతన్య పాఠశాల బ్రాంచ్-3 విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విద్యార్థులను శని వారం పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం సురేష్ మాట్లాడుతూ... పోటీ పరీక్ష ఏదైనా ఫలితాలల్లో శ్రీ చైతన్య విద్యార్థులకు మరెవ్వరూ సాటి రారన్నారు. ఇక పాఠశాల ప్రిన్సిపాల్ రమణ మాట్లాడుతూ... గత నెలలో జరిగిన ఐఎన్ టీఎస్ వో పరీక్షలో తమ బ్రాంచ్ నుంచి 167 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 163 మంది లెవెల్ -2కి అర్హత సాధించడం చాలా గర్వంగా ఉందన్నారు. పోటీ పరీక్షల్లోనే కాకుండా ఆట, పాటలలో కూడా ఆల్ రౌండ్ డెవలప్మెంట్ తో శ్రీ చైతన్య సంస్థ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ కేదార్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి కార్మికుల సమ్మెపై ఎస్మా ప్రయోగించడం చాలా దారుణం

-ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, కె రాధాకృష్ణ

విశాలాంధ్ర - చంద్రగిరి: రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా మాట తప్పను మడమతిప్పను అని నిత్యం ప్రచారం చేసుకునే జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ కార్మికులకు తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు అదనంగా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ అక్క చెల్లెమ్మలకు జీతం పెంచుతాను అని మాట చెప్పి మాట తప్పినందుకు మొదటగా అంగన్వాడీ కార్మికులకు జగన్మోహన్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి. అలా కాకుండా అంగన్వాడీ కార్మికులు 26 రోజులుగా సమ్మె నిర్వహిస్తూ ఉంటే వారిపై సచివాలయ ఉద్యోగులను పెట్టి భీగాలు పగలగొట్టి దౌర్జన్యం చేశారు. పోలీసులను ఉసిగొల్పి అక్రమ అరెస్టులు నిర్బంధాలు ప్రయోగించారు, ఇవి చాలవన్నట్టు జిల్లా కలెక్టర్ల వద్ద నుండి నోటీసులు ఇప్పించారు. అంగన్వాడీ కార్మికుల పట్టుదల ముందు జగన్మోహన్ రెడ్డి కుప్పిగంతులు ఏవి పనిచేయలేదు. దీంతో నేడు జీవో నెంబర్ రెండును తీసుకువచ్చి అంగన్వాడీని అత్యవసర సర్వీసుగా మార్చి 6 నెలల పాటు సమ్మెలు నిషేధిస్తూ అంగన్వాడీ కార్మికుల పైన ఎస్మా ప్రయోగిస్తామని చెప్పి బెదిరించడం అన్నది చాలా సిగ్గుమాలిన చర్య అని వారు దుయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డికి సలహాలు ఇస్తున్న సలహాదారులు ఎవరిపై ఎస్మా ఉపయోగించాలో ఏ రంగాలపై ఉపయోగించాలో ఎలాంటి సందర్భాలలో ఉపయోగించాలో కూడా తెలియని వారు సలహాలను పాటిస్తున్న ముఖ్యమంత్రి చర్యలు చాలా సిగ్గుచేటని దీనిని తీవ్రంగా ఏఐటియుసి ఖండిస్తోందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్. చంద్రశేఖర్ రెడ్డి కె.రాధాకృష్ణలు ఒక ప్రకటనలో తెలిపారు.

తప్పనిసరిగా గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించాలి

విశాలాంధ్ర - గుడిపాల : 32 వ విడత గాలి కుంటు వ్యాధి టీకాలు కార్యక్రమము లో భాగంగా మండలములో గుడిపాల,గుడిపాల మాదిగవాడ ,ముత్తువాళ్ళవూరు, కండ్రిగ, కండ్రిగ,గ్రామాల్లో వేయడం జరిగింది. నాలుగు నెలలు దూడల నుంచి అన్ని పశు వులకు విధిగా టీకా వేయించుకోవాలి అని,టీకా వేయడం వలన పశువులకి హానీ కలుగుతుంది అనే అపోహలు వీడాలి అని, వైరస్ వ్యాప్తి చెందకుండా చూసు కోవాలని. అందరూ పాడి రైతులు అవకాశాన్ని ఉపయోగించుకొవాలని గుడిపాల లైవ్‌స్టాక్ అదికారి డి.హషీమ్ అన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్క రించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో మునిసిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. తమ న్యాయమైన సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. జయరాం రావు పార్కు నుంచి ప్రారంభమైన ప్రదర్శన పెళ్లి మండపం, అంబేద్కర్ సర్కిల్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు సాగింది. ర్యాలీలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని... సమాన పనికి సమా న వేతనం ఇవ్వాలని... కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని వారు నినా దాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చం ద్రశేఖర్ రెడ్డి, సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ... మున్సిపల్ కార్మికుల సమస్యలపట్ల ప్రభు త్వం సానుకూలంగా లేదన్నారు. సమ్మెలను ఉద్యమాలను అణిచి వేయాలని పోలీసులను అడ్డుపెట్టుకొని పబ్బం గడుపుకోవాలని చూస్తో ందన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూలంగా ఆలో చన చేసి పరిష్కరించే విధంగా ప్రభుత్వ చర్యలు లేవని... ఇది ప్రభు త్వానికి ప్రభుత్వ పతనానికి దారితీస్తుందన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని కార్మికుల పట్ల సానుకూల దృక్పథంతో ఆలోచన చేసి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేదంటే ఇకపై సమ్మె ఉధృతం చేసి మిలిటెంట్ పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియో జకవర్గ మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శులు మురళి, వైయస్ మణి, సిపిఐ మండల కార్యదర్శి గోపి, మోహన్ రెడ్డి, మునిసిపల్ నాయకులు జాన్, హరినాథ్, వెంకటేష్, కొండమ్మ, మురళీకృష్ణ, రామకృష్ణ, మోహన్, కృష్ణ, హేమ,మారియమ్మ, బలరాం, మహేంద్ర సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి: ప్రముఖ టీవీ ఛానల్ జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్ర మం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నట్టు ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు.ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోందన్నారు. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ల ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్ తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోందన్నారు. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్ తో పాటు మరేదైనా టాలెంట్ ఉంటే డ్రామా జూనియర్స్ లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ లో పాల్గొనాలనుకునే వారు తో మునుపెన్నడూ పిల్లల్లోని టాలెంట్ ను ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను డ్రామా జూనియర్స్ ఎస్ సెవెన్ ఆడిషన్స్ డాట్ జీ5 డాట్ కామ్ లేదా డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఏ జీమెయిల్ డాట్ కామ్ లేదా వాట్సాప్ నంబరు 9100054301 లో సంప్రదించాలని కోరారు.

అన్న ధాత సుకీభవ

విశాలాంధ్ర - గుడిపాల : చిత్తూరు నియోజకవర్గం గుడిపాల మండలం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ఈరోజు 172వ రోజు మండల పార్టీ అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో బెంగళూరు వాస్తవ్యులు శ్రీ చంద్రయ్య నాయుడు చే భోజనం విస్త రణ నిర్వహించడం జరిగింది,ఇందులో పాల్గొన్న నాయకులు, కార్యదర్శి కిట్టు జై చంద్ర, సుధాకర్ యాదవ్, ఐజాక్ , శివారెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

ప్రాణాలు పోయిన పట్టించుకోని రోడ్డు రవాణా సంస్థ

రోడ్డు ప్రమాదంలో యువకుడి పరిస్థితి విషమం

విశాలాంధ్ర - గుడిపాల : చిత్తూరు నియోజకవర్గం గుడిపాల మండల కేంద్రంలోని పానాటూరు వద్ద రోడ్డు అద్వానంగా ఉన్న నేపథ్యంలో శుక్రవారం రాత్రి అదే ఊరికి చెందిన గజేంద్ర అనే వ్యక్తి (36) ద్విచక్ర వాహనంలో వస్తూ గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలు పాలయ్యాడు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం, 108 ద్వారా రత్నగిరి సీఎంసీ ఆసుపత్రికి తరలించారు. రెండు రోజుల క్రితం రెండు టూరిజం బస్సులు ఢీకొని హైదరాబాదుకు చెందిన ఇద్దరు వ్యక్తులకు గాయాలయింది. ఇలా నెలలో సుమారు 10 నుంచి 20 ప్రమాదాలు చోటు చేసుకుంటూ ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారు. దీనికి రోడ్లు అద్వానంగా ఉండటమే కారణం. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన స్పందించకపోవడం బాధాకరం. ఇంకా ఎంతమంది ప్రాణాలు కోల్పోతే గాని మీరు రోడ్లు బాగు చేస్తారో చెప్పాలి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పానాటూరు వద్ద ఉన్న రోడ్డును మరమ్మతు చేయించి ప్రమాదాలను నివారించవలసినదిగా కోరుతున్నాం లేకుంటే రోడ్డుపై బైఠాయించి గ్రామస్తులతో ధర్నాకు పిలుపునిస్తాం అని ప్రయాణికులు హెచ్చరించారు.

జగన్ ఓ నియంత

అంగన్వాడీలపై 'ఎస్మా' దుర్మార్గం

-సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి ఓ నియంత అని... అంగన్వాడీ ఆడపడుచుల ఆర్తనాదాలతో రాష్ట్రం తగలబడిపోతుంటే జగన్... 'నీరో చక్రవర్తి' లా వేడుక చూస్తున్నారంటూ సీపీఎం జిల్లా కార్యదర్శి వంద వాసి నాగరాజు విమర్శించారు. తమ న్యాయపరమైన సమస్యల సాధన కోసం అంగన్వాడీలు 26 రోజుల పాటు సుదీర్ఘ పోరాటం చేస్తుంటే వారిపై ఎస్మా జీవో నెం.2ను ప్రయోగించడం దుర్మార్గపు చర్యని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ, ఐఎఫ్టీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం 26వ రోజుకు చేరు కుంది. వీరి సమ్మెకు సీపీఎం జిల్లా కార్యదర్శి నాగరాజు సంఘీభావం తెలియజేశారు. అంగన్వాడీల ఉద్యమాన్ని అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఎస్మా జీవోను ఈ సందర్భంగా తగలబెట్టారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ... అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం.2 జారీ చేయడాన్ని సీపీఎం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. తక్షణమే ఈ జీవోను ఉపసంహరించుకుని వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్‌వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేధించడం అప్రజాస్వామికమన్నారు. సమస్యలు పరిష్కరించకుండా సమ్మె నిషేధిస్తూ, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం దుర్మార్గమని ఆయన వాపోయారు. న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం అభ్యంతరకరమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మోదీ అడుగుజాడల్లో నడుస్తూ ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తోందన్నారు. ఇదే వైఖరి కొనసాగితే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ చర్యను కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, పార్టీలు, ప్రజాతంత్ర వాదులు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. జగన్ నిర్మిస్తున్న ప్యాలెస్ కు రూ.450 కోట్లు ఖర్చు పెట్టే బదులు మరో రూ.50 కోట్లు జత చేసి అంగన్వాడీల వేతనాలు పెంచితే ఈ సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, రాజా, రేవతి, పుష్ప, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తాం

-మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర - గంగవరం : బైరెడ్డిపల్లి మండలంలోని బైరెడ్డిపల్లి పంచాయతీ మరియు ధర్మపురి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి శనివారం ఇంటింటికి తెలుగుదేశం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా చీలంపల్లి, నాగిరెడ్డిపల్లి,మిట్టపల్లి, మర్రిమానుచేను, చింతల కుంట, మూలతిమ్మేపల్లి, ధర్మపురి,పిచ్చి గుండ్లపల్లి, తూర్పు గడ్డ, గ్రామాలలో ఆయన పర్యటన సాగింది. సందర్భంగా నాగిరెడ్డిపల్లి లో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం,భువన చంద్ర గౌడ్, అరుణ్, అమరనాథ్ గౌడ్, షౌకత్ సాబ్, ప్రభాకర్, రామరాజు, నాగరాజు, మాజీ ఎంపీటీసీ రత్నమ్మ, వెంకటేష్, సంపత్ గౌండర్,మహిళా విభాగం అధ్యక్షురాలు శివకుమారి, జయమ్మ మరియు జనసేన నాయకులు దిలీప్, చైతన్య, నాగరాజు, సల్మాన్, దినేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నగిరి నియోజకవర్గంలో ఆర్టీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

నగరి ఆటో టాక్స్ యూనియన్ నాయకులు భాష యేసు శేఖర్ డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : టాక్సీ ఆటో డ్రైవర్లు అందరూ కలిసి నగిరిలో ఆర్టీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐటియుసి సీనియర్ నాయకులు వెలన్ అధ్యక్షతన నగరి ఆర్ డి ఓ కార్యాలయం దగ్గర నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా మాట్లాడుతూ జిల్లా విభజన తరువాత పుత్తూరులో అందుబాటులో ఉన్న ఆర్టీవో కార్యాలయాన్ని తొలగించి చిత్తూరుకు మార్చడం జరిగింది. ఆటో కార్మికుల ఎఫ్సి చేయాలన్న ఒక రోజులో పూర్తి కావడం లేదు రెండు రోజులు టైం పడుతుంది దీనివలన విపరీతమైన ఖర్చులు పెరిగి కుటుంబ పోషణ భారంగా మారుతున్నది కావున నగిరిలో మున్సిపల్ ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయాలి నగిరిలో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయాలని గతంలో ఆర్డీఓ స్థానిక ఎమ్మెల్యేమన మంత్రివర్యులు ఆర్కే రోజా సెల్వ మని కూడా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అయినా ఇంకా స్పందించలేదు, ఆర్టీవో కార్యాలయం ఏర్పాటుకు ఆలస్యం అయితే కనీసం వారానికి ఒక రోజన్నా నగిరిలో ఆర్టీవో అధికారులు క్యాంపు పెట్టి ఆటో డ్రైవర్లకు ట్యాక్సీ డ్రైవర్లకు సామాన్య ప్రజానికానికి అందుబాటులో లైసెన్సులు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మంత్రిగారు దీనిపైన స్పందించి కార్యాలయం ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ మరియు ఏఐటియూసీ కోరుతున్నది. ఈ కార్యక్రమంలో ఏటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య సీనియర్ పట్టణ నాయకులు వేలన్ విజయ్ కుమార్ రూప కుమార్ ఆటో టాక్సీ యూనియన్ నాయకులు భాష యేసు శేఖర్ గోపాలు ధన లాజర్ముత్తుగోవిందరెడ్డిసర్వానాఅయ్యప్ప జార్జ్ బుజ్జి ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనకు

స్వస్తి పలకాలి

---- మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ----

విశాలాంధ్ర - గూడూరు : నాలుగున్నరేళ్ల వైసీపీ అరాచక పాలనకు ప్రజలు స్వస్తి పలకాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం గూడూరు పట్టణ గమళ్లపాలెంలోని టీడీపీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్ అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు అవుతోం దన్నారు. రాష్ట్రాన్ని ఈ సైకో పాలన నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలన్నారు. ఈ ప్రభుత్వంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు దగాపడ్డారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా పిల్ల సైకోలు కబ్జాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందన్నారు. దీన్ని చక్కదిద్దేందుకు చంద్రబాబు సీఎం కావాలన్నారు. బాబు అధికారంలోకి రాగానే 18 ఏళ్ల పైబడిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేల రూపాయలు అందిస్తారన్నారు. తల్లికి వందనం కింద ఇంట్లో చదువు కునే పిల్లలందరికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు ఖాతాలోకి జమ చేస్తారన్నారు. దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తారన్నారు. ఆడ బిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేలు, 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. రైతన్నలకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.20 వేలు అందిస్తా రన్నారు. ప్రతి ఇంటికి శుద్ధి తాగునీరు, ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు చేస్తారన్నారు. పేదల ఆదాయం ఐదేళ్లలో రెట్టింపు చేసి సంపన్నులను చేస్తారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై దాడులు పెరిగాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చట్టం తరహాలో బీసీరక్షణ చట్టం తెచ్చి అండగా నిలుస్తామన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయ ంపై వారిలో చైతన్యం కల్పించేందుకే టీడీపీ జయహోబీసీతో ప్రజల ముందుకు వస్తోం దన్నారు. బీసీలు బలహీనులు కాదు బలవంతులనే నినాదమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమన్నారు. లక్షల మందిని నాయకులుగా తయారు చేసిన పార్టీ తెలుగుదేశం బీసీలకు రాజ్యాధి కారాన్ని ఇచ్చిన పార్టీ తెలుగుదేశం అపమన్నారు. వైసీపీ హయాంలో 26 మందికి పైగా బీసీలు హత్యకు గురయ్యారన్నారు. 650 మంది నాయకులపై తప్పుడు కేసులు పెట్టార న్నారు. రాష్ట్రంలో 43 మందికి పైగా ముస్లిం మైనార్టీలపై దాడులు జరిగాయన్నారు. బీసీలకు ఇచ్చిన వాగ్దానాలలో బీసీ కమీషన్, సబ్ ప్లాన్, నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం, అన్ని కులాలకు కార్పొరే షన్లు, బీసీ ఉప వర్గీకరణ, ఐదేళ్లలో వెనుకబడిన తరగతులకు రూ. 75,000 కోట్లు ఖర్చు చేయడం వంటివి ఉన్నాయన్నారు.బీసీ కమి షన్, బీసీ ఉప వర్గీకరణలో ఎలాంటి పురోగతి లేదన్నారు. గత మూడేళ్లలో 56 కార్పొరేషన్లకు కేవలం 7132 కోట్లు కేటాయించారన్నారు. ఈ అరాచక పాలనకు స్వస్తి పలికే రోజులు దగ్గరలోనే ఉన్నా యన్నారు.

చెప్పిన మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - చౌడేపల్లి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో చెప్పిన మాటను నిలబెట్టుకున్నారని అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు అన్నారు స్థానిక అంబేద్కర్ భవనంలో మండలంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చాలని ఆయన గుర్తు చేశారు ఈ క్రమంలో మండలంలోని 166 సంఘాలకురూ.14.21.71.54లు మంజూరు అయిందన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో సంక్షేమం అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు రాష్ట్రంలో పులివెందుల తర్వాత పుంగనూరు లో అభివృద్ధి జరిగిందన్నారు సచివాలయం వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటి ముందుకు తీసుకొచ్చారని మనం అందరం కలిసి పట్టం కట్టాలన్నారు రాబోయే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలందరూ మహిళలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా వాణిజ్య విభాగ సహాయ కార్యదర్శి మంజునాథ్ మండల ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్ సింగిల్ విండో చైర్మన్ రవిచంద్ర రెడ్డి మండల సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ హెడ్డిఎఫ్సి చైర్మన్ కే కళ్యాణ్ భరత్ సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ ఎంపీటీసీ సభ్యులు తొండా శ్రీరాములు రూపా రేఖ ఐకెపి ఐకెపి ఎపిఎం నర్సోత్తమ రెడ్డి ఎస్హెచ్జి మహిళలు పాల్గొన్నారు.

న్యాయమైన సమస్యను పరిష్కరించాలి

నాలుగు రోజులుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతు ప్రకటించిన టిడిపి



విశాలాంధ్ర పుత్తూరు టౌన్ : పుత్తూరులోఏపీమున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం స్వతంత్ర సంఘాలు జేఏసీ పిలుపు మేరకు శు క్రవారము పుత్తూరు లో మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించి అనంతరం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గాలు భాను ప్రకాష్ మాట్లాడుతూ కార్మికులు న్యాయమైన సంస్థను పరిష్కరించాలని కరోనా కష్టకాలంలో కూడా మున్సిపల్ కార్మికులు ప్రాణాలు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడటంలో ముందున్నారని తెలిపారు అలాంటివారికి జీతాలు పెంచాలని అడగడం తప్ప అని ప్రశ్నించారు తెలుగుదేశం ప్రభుత్వం వస్తుంది వచ్చినాక అందరినిఆదుకుంటామని జీతాలు పెంచే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు మున్సిపల్ కార్మికుల సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు కార్మికులందరికీ ఇన్ని స్థలాలు కూడా మా ప్రభుత్వంలో మంజూరు చేస్తామని తెలిపారు ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌర అధ్యక్షులు డి మహేష్ మాట్లాడుతూ ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 26 వేల రూపాయలు మంజూరు చేయాలని, సీయల్స్, క్యాజువల్ అమలు చేయని మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని తదితర నినాదాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సమ్మె చివరి ఆయుధమని, సమ్మెకు వెళ్ళటకు ఈ రాష్ట్ర ప్రభుత్వమే ప్రధాన కారణమని ప్రజలు అనారోగ్యానికి గురైతే దానికి బాధ్యత ప్రభుత్వం వహించవలసి వస్తుందని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికుల 21 డిమాండ్స్ పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం స్వతంత్ర సంఘాల జేఏసీ కోరగా అందులో కేవలం డ్రైవర్స్ అండర్ గ్రౌండ్ వర్కర్స్ మలేరియా వర్కర్స్ కు మెడికల్ అలవెన్స్ వర్తింపజేస్తామని, పర్మినెంట్ చేయమని జీతాలు పెంచమని ప్రభుత్వం మొండి వైఖరి వ్యవహరించడంతో తప్పనిసరిగా సమ్మెలకు వెళ్తున్నామని పారిశుద్ధ్య కార్మికుల చేస్తున్న సమ్మెకు ప్రజల సహకరించాలని ఆయన అన్నారు ఈ సమ్మెలో ఇంజనీరింగ్ విభాగంలో ఉన్న వాటర్ వర్క్స్ లో పనిచేయువారు, పార్క్ సుబ్రపరిచేవారు వారికి జీతాలు పెంచాలని, సమ్మె డిమాండ్ సత్వరమే పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల శ్రమను ఈ రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుందని ఇకనైనా ఆపి వారిని తక్షణమే పర్మిట్ చేయాలని ప్రభుత్వం పెంచుతున్న అధిక ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆప్కాస్ కార్మికులకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆప్కాస్ లో ఉన్న పిఎఫ్ సమస్యలు స్థానికంగానే పరిష్కరించాలని మున్సిపల్ కాలనీలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి వర్తింప చేయాలని, సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించకుండా దొడ్డిదారిన పనులు చేయిస్తే సహించేది లేదని, ప్రజల ఆరోగ్యాలే మా క్షేమం అంటూ ప్రతినిత్యం దుర్భరమైన జీవితాలు గడుపుతున్న పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించేలా ఈ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు స్పందించాలని అన్నారు జనసేన పార్టీ నుండి గోపి రాయులు మద్దతు తెలిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారుయూనియన్ నాయకులు గోపి కార్మికులు గణేష్ కుమార్ చందు భారతి ,మని, విజయ్ కుమార్ యకోబు ,అంకయ్య, గోవింద్ స్వామి తెలుగుదేశం పార్టీ నాయకులు పుత్తూరు పార్టీ అధ్యక్షులు గాలి జీవరత్న నాయుడు, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య ,మున్సిపల్ మాజీ చైర్మన్ యుగంధర్ వైస్ చైర్మన్ ఆనంద మాధవ నాయుడు గణేష్, బొబ్బిలి ,బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అందరికీ చేరాలి

ఎమ్మెల్యే వెంకటేగౌడ

విశాలాంధ్ర - గంగవరం : మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం వైయస్సార్ పెన్షన్ కనుక కార్యక్రమం ఎమ్మెల్యే వెంకిటేగౌడ ప్రారంభించారు. ఈసందర్భంగా అయన లబ్దిదారులకు మరియు నూతనంగా అర్హులైన లబ్దిదారులకి ఫింఛన్లు అందచేయడం జరిగింది. ప్రతి నెల ఒకటో తేదీ తెల్లవారుజామున నుంచే వలంటీర్లు ఇళ్లవద్దకు వచ్చి మరీ పింఛన్ సొమ్ము అందజేస్తున్నారని అవ్వాతాతలు, వికలాంగులు పింఛన్ల కోసం రావాలంటే ఇబ్బందులు పడుతున్నారనే ఉద్దేశంతో జగనన్న వలంటీర్లను ఏర్పాటు చేసి మీ ఇళ్లవద్దకే పంపి పింఛన్లు ఇచ్చేలా చర్యలు తీసుకున్నారని తెలిపాను. ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర దేశంలో ఎక్కడ లేదని ఈ ఘనత జగన్ కే దక్కుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, ప్రహ్లాద, శ్రీ రాములు రెడ్డి, ఎంపీపీ వెంకటరమణ, జడ్ పీ టీ సీ పార్వతి చంద్ర, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకు టిడిపి విశేష స్పందన

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలో టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం శనివారం రోజున మాగాండ్లపల్లి ఏటవాకిలి పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో జోరుగా సాగింది అడుగడుగున ప్రజల నుండి విశేష స్పందన రావడం జరిగింది టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ప్రజలతో మమేకమౌతూ భవిష్యత్తుకు గ్యారెంటీకి సంబంధించిన ఆరు గ్యారెంటీల కరపత్రాలను ప్రజలకు ఇంటింటా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ఎప్పుడు అధికారంలో ఉన్న ప్రజా సంక్షేమం అభివృద్ధి పక్షాన పని చేయడం జరిగిందని ఆనాడు మా ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే నేటికీ కూడా గ్రామాల్లో ఎక్కడ చూసిన కనబడుతున్నాయన్నారు ప్రస్తుత వైసిపి ప్రభుత్వ పరిపాలల్లో గ్రామాల్లో ఎలాంటి నిధులు లేకపోవడంతో సర్పంచులు ఎంపీటీసీలు దిష్టిబొమ్మలాగా ప్రజల మధ్యన నిలబడి చోద్యం చూస్తూ ఉండడం జరుగుతున్నది అన్నారు గ్రామ స్వరాజ్య స్థాపన గ్రామ సచివాలయాల వ్యవస్థ ఏర్పాటుతో సాధ్యమైందని వైసిపి ప్రభుత్వం చెప్పుకుంటుంది గాని విధులు లేక అది సాధ్యం కాలేదని ప్రజలే వాడవాడలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలను ఎత్తిచూపుతున్నారన్నారు రాక్షస పాలనకు ప్రజలు చమర గీతం పాడే రోజులు దగ్గర ఉన్నాయన్నారు తల్లి చెల్లిని రాష్ట్రం నుండి గెంటేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పాలన ఎలా చేయగలరు అన్నారు ఒక ఛాన్స్ తో ప్రజలను మోసం చేసే అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడం జరిగిందన్నారు ఇప్పటికైనా ప్రజలు అప్రమత్తంగా ఉండి 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని రాష్ట్ర అభివృద్ధిని చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డిరాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు ఆసూరి బాలాజీ రాయల్ టిడిపి రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపా ధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు నాయకులు రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు పాలడుగు రెడ్డప్ప నాయుడు సివి రెడ్డి పోలీస్ గిరి శ్రీనాథ్ రెడ్డి రామయ్య కేశమూర్తి గంగాధర శ్రీని వాసులు రమణ గంగులప్పా జనసేన నాయకులు జిల్లా కార్యదర్శి పగడాల రమణ ప్రోగ్రామ్స్ సెక్రెటరీ చైతన్య రాయల్ రూరల్ అధ్యక్షులు విరుపాక్షి టౌన్ అధ్యక్షులు నరేష్ రాయల్ ఉపాధ్యక్షులు సుబ్బు హరినాయక్ బాలాజీ నాయక్ మురళి రాయల్ గణేష్ పవన్ వెంకటేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి మద్దతుగా నిలవండి

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి మద్దతుగా నిలవాలని ఆ పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి కోరారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని తొమ్మిదవ వార్డులో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి తన పర్యటన ప్రారంభించిన రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లారు. స్థానికులు తమ సమస్యలను ఆమెకు వివరించారు. వైసీపీ పాలనలో శాంతియుతంగా బతుకలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ... శ్రీకాళహస్తిలో ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. వైసీపీని ఇంటికి పంపాలని ఓటర్లను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇన్ ఛార్జి మిన్నల రవి, మాజీ కౌన్సిలర్ సుప్రజ, కరీం, పండు తదితరులు పాల్గొన్నారు.

ఎస్మా ప్రయోగించినా తగ్గేదే లే...

విశాలాంధ్ర - గంగవరం : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడిలు చేస్తున్న సమ్మెను నిర్వీర్యం చేయాలని జీవో నెంబర్ రెండు ప్రకారం ఎస్మా ప్రయోగించిన సమ్మె చేయకుండా తగ్గేదే లేదని అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు హెచ్చరించారు.సిఐటియు, సమరశీల, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు నాలుగు యూనియన్ నాయకులు శాంతి, భారతి, రాధా, చిలకమ్మా, ప్రభావతి, పద్మ, మంజుల, మహేశ్వరి, రాణి, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీ చేస్తున్న సమ్మె శనివారంతో 26వ రోజు చేరుకున్న సందర్భముగా పలమనేరు పట్టణంలో అంగన్వాడీలు ప్రభుత్వంపై కారాలు మిరియాలు నూరారు. రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టుపై ఏమాత్రం గౌరవం లేదని తేట తెల్లమవుతున్నదని విమర్శించారు. అంగన్వాడీలు అడుగుతున్న మూడు డిమాండ్లు న్యాయపరమైనవా కాదా రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేయాలన్నారు. గత ప్రభుత్వాలు అంగన్వాడీలపై ప్రయోగించిన నిర్బంధాలను ఎదుర్కొని నిలబడ్డామని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెట్టే నిర్బంధాలు తమకేమీ కొత్తేమి కాదని ఎన్ని నిర్బంధాలు తట్టుకుని మా హక్కులను సాధించుకునే వరకు సమ్మెను ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు యూనియన్ల నాయకులు, వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

పెన్షన్ పెంపుతో అవ్వ తాతలు వికలాంగుల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర - పుంగనూరు:- పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు పెన్షన్ పెంపు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష పాల్గొని నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అవ్వ తాతలకు వికలాంగులకు వితంతువులకు పేన్షన్ పెంచి 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఈ మూడు వేల రూపాయలతో వారి జీవితాల్లో వెలుగులు నిండడం హాయ్ మన్నారు ఇచ్చిన మాట తప్పకుండా మడమ చెప్పకుండా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చడం చాలా సంతోషకరమన్నారు గతంలో పెన్షన్ కావాలంటే జన్మభూమి కమిటీలు చెప్తే తప్ప మంజూ రయ్యేవి కావని మా ప్రభుత్వంలో అర్హత గల ప్రతి ఒక్కరికి పెన్షన్ మం జూరు చేసి నేరుగా వాళ్ళ ఇండ్ల వద్దనే ప్రతి నెల ఒకటవ తేదీన ఇవ్వడం జరుగుతున్నది అన్నారు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మా ప్రభుత్వం ముందుకు వెళుతున్నదన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జనసేన నేత వినుత కోటా దాతృత్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా తన దాతృత్వం చాటుకున్నారు. శ్రీకాళహస్తిలోని నాయీ బ్రాహ్మణుల సంఘం నాయకులు చేస్తున్న త్యాగరాజ ఆరాధన కార్యక్ర మానికి రూ. 6వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ... పవన్ కళ్యాణ్ ను వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. పవన్ కళ్యాణ్ నాయీ బ్రాహ్మణులకు పూర్తి స్థాయిలో ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తారన్నారు. నాయీ బ్రాహ్మణులలో చదువుకున్న యువత ఉద్యోగాలు లేక, ఒక పక్క కుల వృత్తి చెయ్యలేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే నాయీ బ్రాహ్మణులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ధర్మ పోరాట సభను విజయవంతం చేయండి

---- ఆర్ సి వై టీం సభ్యులు ----

విశాలాంధ్ర పుంగనూరు: పట్టణంలోని సునంద నిలయంలో ఆర్ సి వై టీం సభ్యులు శనివారం రోజున మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆర్ సి వై టీం సభ్యులు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ భారత చైతన్య యోజన పార్టీ జాతీయ అధ్యక్షులు బి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన మండలంలోని చదల గ్రామంలో ధర్మ పోరాట భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సభలో వనరుల దోపిడీ రైతుల శ్రమ దోపిడీపై వలసలు నిరుద్యోగంపై ఆడుపడుచుల భద్రతపై పాలకుల అరాచకాలపై చర్చించడం జరుగుతుందని అదేవి ధంగా రాజకీయ మార్పు కోసం దశ దిశ నిర్దేశించడం జరుగు తుందని తెలియజేశారు ఈ భారీ బహిరంగ సభను నిజం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వల్ల ఇబ్బంది పడిన బాధితులు నష్టపోయిన రైతన్నలు నిరుద్యోగులు వలసవాదులు నియోజ కవర్గ ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరడం జరిగింది అనంతరం ధర్మ పోరాట సభ పోస్టర్లు ఆవిష్కరిం చడం జరిగిందిఈకార్యక్రమంలోఆర్సి వై టీం సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీఐ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించిన అధికారులు

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : 2024 నూతన సంవత్సరం పురష్కరించుకుని జాతీయ సమాచార హక్కు చట్టం -ఆర్టీఐ యూనియన్ అధ్యక్షుడు బండి పట్టాభిరెడ్డి, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.కె.కుమార్ , రాష్ట్ర ఆర్టీఐ యూనియన్ యూత్ అధ్యక్షుడు రామరాజు ఆధ్వర్యంలో రెవిన్యూ ఆఫీస్ వద్ద తహశీల్దార్ ఇన్బనాధన్, ఎంపీడీవో ఆఫీస్ వద్ద ఈవోపీఆర్డీ రాఘవేంద్ర రాజు, జూనియర్ అసిస్టెంట్ సుభాష్ చంద్రబోస్ లతో పాటు పలువురు అధికారులచే శనివారం న్యూఇయర్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సలహాదారు డాక్టర్ తిలక్, యూనియన్ సభ్యులు మోహన్ కుమార్, రామ్ ప్రకాష్, శ్రీనివాసులు రెడ్డి, మున్నా, పట్టాభి, జైపాల్, రత్నం, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఖాతాదారులకు శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు మరిన్ని సేవలు

బ్యాంకు పని వేళలు మార్పు

అడుమానం అప్పు వడ్డీ తగ్గింపు, పరిమితి పెంపు

షేర్ హోల్డర్స్‌కు 2021-22 నుండి 8 శాతం డివిడెంట్లు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఇకపై ఖాతాదారుల సౌకర్యార్థం మరన్ని సేవలు అందించనున్నట్లు శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు చైర్మన్ శెట్టిపల్లి, సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్‌తోపాటు పాలకమండలి సభ్యులు శనివారం ఎమ్మెల్యేను కలిసి ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నెల 29వ తేదీన శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు నందు చైర్మన్ శెట్టిపల్లి, సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశమునందు బ్యాంకు ఆర్థిక స్థితిగతుల విషయములు సమీక్షించి, అభివృద్ధి కొరకు తీసుకొనవలసిన చర్యల గురించి చర్చించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు . మధుసూదన రెడ్డి సూచనల మేరకు ఖాతాదారుల సౌకర్యార్థం, బ్యాంకు ఇంకను మంచి అభివృద్ధి సాధించు దిశగా చర్యలు తీసుకొనే సదుద్దేశ్యముతో బ్యాంకు పనివేళలను మార్చినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు, మధ్యాహ్నం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు, అలాగే ఆదివారములు బ్యాంకు పనిచేయు విధముగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అందుకు ప్రతిగా ప్రతి శుక్రవారము బ్యాంకునకు శెలవు ఇచ్చు విధముగా నిర్ణయము తీసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అడుమాన అప్పులు(మార్టిగేజ్ లోన్) గాను విధించుచున్న వడ్డీని 15 శాతం నుండి 12 శాతం నకు తగ్గిస్తూ ప్రస్తుతం అడుమాన అప్పు గా మంజూరు చేయుచున్న రూ.500000 పరిమితిని రూ.1000000 లకు పెంచుతూ బోర్డు నిర్ణయించిందన్నారు. ఇంకనూ షేర్ హోల్డర్లకు 2000 సంవత్సరం నుండి ఎటువంటి డివిడెండు పంపకము చేయుటకు వీలు లేకుండా ఆర్‌బిఐ వారు నిబంధనలు విధించిన విషయం అందరికీ విధితమే. ప్రస్తుతం మన

బ్యాంకు ఖాతాదారులకు అందించే సేవలు, ఆర్థిక పరిపుష్ఠిలో సాధించిన ప్రగతిని ఆర్‌బిఐ వారు క్షుణ్ణముగా పరిశీలించి సంతృప్తి చెందిన మీదట సదరు నిబంధనలను పూర్తిగా తొలగించి 2021-2022 సంవత్సరం నుండి షేర్ హోల్డర్లకు డివిడెండు 8 శాతం ను వారి సేవింగ్సు ఖాతా నందు జమ చేయవల సినదిగా ఆదేశించారని,. అలాగే అడుమాన అప్పు తో పాటు గృహ నిర్మాణము నకు కూడా హౌం లోన్ ను కూడా మంజూరు చేయుటకు బైలా సవరణకు ఆదేశించ డమైనదన్నారు. అంతే కాకుండా ఎటిఎం సేవలు అతి త్వరలో ప్రజలకు అందుబాటులోనికి రానున్నదని, కావున పురప్రజలు, ఖాతాదారులు ఈ సదావకాశీములను వినియోగించుకొని తద్వారా మన బ్యాంకు మన ఊరి బ్యాంకు ఇంకనూ అభివృద్ధికి చెందుటకు తోడ్పడగలరని ఆశించారు. శ్రీకాళహస్తి పుర ప్రజలకు, బ్యాంకు సభ్యులకు, ఖాతాదారులకు బ్యాంకు పాలకమండలి, సిబ్బంది నూతన సంవత్సర, సంక్రాంతి, రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

కాపులకు వైసీపీ మోసం -వినుత కోటా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:కాపులకు వైసీపీ మోసం చేస్తోందని జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా విమర్శించారు. ఈ మేరకు ఆమె శనివారం శ్రీకాళహస్తిలో కాపు భవన నిర్మాణం చేసే స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా వినుత కోటా మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో కాపు భవనం కడగాలకి కూడా నోచుకోలేదన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కాపు భవన నిర్మాణం కోసం ప్రకటించిన రూ.కోటి విరాళం సుమారు ఐదేళ్ల అయినా ఇవ్వకుండా మోసం చేశారని వినుత ఆరోపించారు. కాపు కార్పొరేషన్ ద్వారా ఏడాదికి రూ. 2వేల కోట్లు వంతున ఐదేళ్లలో రూ. 10వేల కోట్లు కాపులకు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మాట తప్పాడు.. మడమ తిప్పాడు అని ఆమె విమర్శించారు. రూ.కోటి చెక్కు ఇవ్వాలని సవాలు విసిరిన శ్రీకాళహస్తి వైసీపీ కాపు , బలిజ నాయకులకు తాను ప్రతి సవాల్ విసురుతున్నానన్నారు. వైసీపీని వీడి శ్రీకాళహస్తిలో కాపులు, బలిజలు జనసేనలో చేరితే రూ.కోటి చెక్కు వెంటనే ఇస్తామన్నారు. అదేవిధంగా భవనం కట్టి గృహ ప్రవేశం చేసి ఇస్తామని వినుత సవాల్ విసిరారు. ఊడిగం చేసే కాపు, బలిజ నాయకులు దమ్ముంటే ఎమ్మెల్యే చొక్కా పట్టుకుని కాపు భవనం ఎందుకు కట్టలేదని నిలదీయాలని వినుత పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల రావడం శుభపరిణామం
కర్ణాటక మంత్రి మునియప్ప

విశాలాంధ్ర - తిరుపతి : కాంగ్రెస్ పార్టీలోకి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల రావడం శుభపరిణామమని.. ఆంధ్ర రాష్ట్రంలో 2024లో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందని కర్ణాటక రాష్ట్ర సివిల్ సప్లై, ఫుడ్ అండ్ కన్జ్యూమర్ ఎఫైర్స్ శాఖ మంత్రి కేహెచ్ మునియప్ప అన్నారు. శనివారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం మంత్రి మునియప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలని పిలుపు పలికారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ, నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల సారధ్యంలో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి అవసరమైన కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల సైతం కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులతో 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని ఆయన జోష్యం చెప్పారు.

వైభవంగా ద్వి సహస్ర సువాసిని పూజ

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలోని శ్రీ శక్తి పీఠంలో శనివారం ద్వి సహస్ర సుహాసిని పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి సమన్వయకర్త డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి హాజరైనారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయం నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం శ్రీ శక్తి పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వరానంద భారతి స్వామి మాతాజీ రమ్యానంద భారతి ఆశీర్వచనాలు పొందారు. స్వామిజీ లతో పాటు అభినయ రెడ్డి శ్రీ మాత్రే నమః పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా నాన్నగారు భూమన కరుణాకరరెడ్డి ప్రజా ఉద్యమాలను చేపట్టి నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంలో ఆరోగ్య రీత్యా ఇబ్బందులు గురైనప్పుడు సిద్దేశ్వర నంద భారతి స్వామి ఆశీర్వాదం అందించడంతో ఆరోగ్యం గా కోలుకున్నారని గుర్తు చేశారు అనంతరం సుహాసిని పూజలు నిర్వహించారు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాల అమలు
మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఉద్ఘాటన

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : నాలుగున్నర ఏళ్ల వైసిపి అరాచక పాలనకు స్వస్తి పలికి మన రాష్ట్రాన్ని వైఎస్సార్ సి పి పాలన నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కదలి రావాలని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. పలమనేరు నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లి మండలంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న ఆయన చీలం పల్లి, మిట్టపల్లి నాగిరెడ్డి పల్లెలో శనివారం పర్యటించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి, అరాచక పాలనను తుది ముట్టించడం మనందరి బాధ్యత అని అన్నారు. జగన్ తన వింత పోకడలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, అభివృద్ధి పథంలో దూసుకెళ్లాల్సిన రాష్ట్రం అన్ని రంగాలలో కుదేలైందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. జగన్ రాష్ట్ర ప్రజలను పూర్తిగా లూటీ చేశారని విమర్శించారు. ప్రస్తుతం కులాల పేరుతో ప్రజలను విడగొట్టి మళ్లీ సీఎం కుర్చీ ఎక్కాలని చూస్తున్నారని మరో మారు వైకాపాకు అవకాశం కల్పిస్తే ప్రజల ధన,మాన,ప్రాణాలతో పాటు ఆస్తులను పోగొట్టు కోవలసిన దుస్థితి నెలకొంటుందని తెలియజేసారు. ఈ ప్రభుత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు పూర్తిగా దగా పడ్డారని ప్రభుత్వ, ప్రైవేటు భూములనే తేడా లేకుండా వైకాపా అనేతలు కబ్జాలకు పాల్పడ్డారని విమర్శించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని దాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే బాబు సీఎం కావాలని సూచించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మహాశక్తి, యువగళం,

అన్నదాత, ఇంటింటికి నీరు, పూర్ టూ రిచ్, బీసీ రక్షణ చట్టం పథకాలపై ఆయన వివరించారు. బీసీలు బలహీనులు కాదని బలవంతులనే నినాదమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని ఆయన స్పష్టం చేశారు. వైకాపాలనలో బీసీలకు జరిగిన అన్యాయంపై వారిలో చైతన్యం కల్పించేందుకే జయహో బీసీ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. మరోవైపు రా.. కదలిరా...అనే నినాదంతో రాష్ట్రంలో దూసుకెళ్లేలా టిడిపి కార్యాచరణ రూపొందించిందని ఈనెల 29 వరకు మొత్తం 22 పార్లమెంటు స్థానాల్లో బాబు బహిరంగ సభలు జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి బాబును ముఖ్యమంత్రిని చేసుకోవడం భావితరాలతో పాటు మనందరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో పలమనేరు మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, బైరెడ్డిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పింఛన్లు పంపిణి కార్యక్రమంలో సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో ని సోమల గ్రామంలో పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలులో భాగంగా వృద్ధాప్య పింఛన్లు 2750 రూ.ల నుండి 3000 రూ.లకు పెంచిన సందర్భం.ఈ క్రమంలో పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి పెంచిన పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు.ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తమ విలువైన ఓట్లను వైకాపా కు వేసి తిరిగి ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డిని చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అలాగే సోమల లో దివంగత పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి జ్ఞాపకార్థం షా వలి టీమ్ ప్రతి సం.క్రికెట్ టోర్నమెంట్ జరపడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో శనివారం నాడు సోమల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆటస్థలం లో చుట్టుపక్కల గ్రామాల్లో ని క్రికెట్ క్రీడాకారులు పోటీలలో పాల్గొంటారు. అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తారు.ఈ క్రికెట్ ను పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి బ్యాటింగ్ చేసి ఆట ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.పి.ఈశ్వరయ్య వైస్ ఎం.పి.పి.ప్రభాకర్ లు వైకాపా నేతలు నాగభూషణం రెడ్డి ,మాజీ మార్కెట్ చైర్మన్ లు అమర మోహన్ ,నాగేశ్వరరావు ,వి.వి.రమణ ,శ్రీరాములు ,హరినాథ్ ,మధు రాయల్ ,దొరబాబు సోసియల్ మీడియా కో ఆర్డినేటర్ నవీన్ కుమార్ రాజు ,ఇ ల సురేంద్ర లు క్రీడాకారులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి: చింతామోహన్

విశాలాంధ్ర - గూడూరు : ఎన్నికలముందే ఏపీకి కేంద్రం ప్రత్యేక హోదా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ చింతామోహన్ డిమాండ్ చేశారు. శని వారం గూడూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో 20 మంది ఎంపీలనిస్తే బీజేపీ పాలకుల మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని ప్రకటించిన జగన్ తీరా సీఎం అయ్యాక రాష్ట్రాన్ని కేంద్ర పాలకులకు తాకట్టు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే దుగరాజుపట్నం ఓడరేవు, నడికుడి రైల్వే లైన్, మన్నవరం బెల్ ఫ్యాక్టరీ, ఎస్ఎస్ కెనాల్, అల్లూరు పాడు నీటి ప్రాజెక్టు, తిరుపతిలో ఇంటర్నేషనల్ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంటా శ్రీనివాసులురెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పూల చంద్రశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, చిల్లకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమయ్య, పట్టణాధ్యక్షుడు ఎన్. భాస్కర్, ఎన్ఎస్ యూఐ పట్టణాధ్యక్షుడు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -పులిచెర్ల- కల్లూరు:కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజశేఖర్ బాబు అన్నారు.పులిచెర్ల మండలం పాళెం పంచాయితీలో శనివారం వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి బీమా యోజన, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యక్రమం, పేద ప్రజల కోసం ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం,కార్మిక సంక్షేమానికి ఆయావుపట్టుగావిశ్వకర్మ ఇలాంటి 18 రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరిగిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరస్వతి, ఎంపీటీసీ మంజుల మునస్వామి, నాయకులు నాగరాజు, ఏవో శ్రీనివాసులు, ఏపీవో షౌకత్ అలీ, హౌసింగ్ ఏఈ త్యాగరాజు, ఏపీఎం చంద్రమోహన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, సంఘమిత్ర శ్రీలత, పాల్గొన్నారు.

హథిరాంజీ మఠం భూముల్లో ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ళపల్లి పంచాయితీ పరిధిలోని హథిరాంజీ మఠంలో సర్వే నంబర్ 9/1లో అక్రమంగా నిర్మించిన భారీ రేకుల షెడ్లను శనివారం జేసీబీ సాయంతో మఠం అధికారులు కూల్చివేశారు.నకిలీ పత్రాలతో వెంకటేష్ అనే వ్యక్తి రేకుల షెడ్లను ఏర్పాటు చేస్తుండగా మఠం అధికారులు గుర్తించి రెండు రోజుల క్రితం నోటీసులు జారీ చేసారు.నోటీసులను సైతం బేఖాతరు చేసి చంద్రగిరి - తిరుపతి ప్రధాన రహదారిలో భారీ రేకుల షెడ్డు నిర్మించారు.ఈ విషయం తెలుసుకున్న హథిరాంజీ మఠం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. రమేష్ నాయుడు మఠం అధికారులతో కలిసి అక్రమ కట్టడాలను కూల్చివేశారు.అక్రమ కట్టడాలను కూల్చే సమయంలో భద్రత దృష్ట్యా పోలీసు సాయం కోరిన తిరుపతి రూరల్ పోలీసులు స్పందించలేదని మఠం అధికారులు విచారం వ్యక్తంచేశారు.అక్రమ దారుడు తమపై రాయితో దాడికి యత్నించగా మాకు రక్షణ కరువైందని వాపోయారు. ఎండోమెంట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ స్వయానా తిరుపతి జిల్లా ఎస్పీ దృష్టికి సమస్యను తీసుకెళ్లి రక్షణ కల్పించామని రాత పూర్వకంగా వినతి పత్రం ఇచ్చిన పోలీసులు స్పందించక పోవడం బాధాకరమని మఠం అధికారులు విచారం వ్యక్తంచేశారు.అక్రమ దారుడు వెంకటేష్ పెట్రోల్తో హైడ్రామా చేసి హంగామా చేసాడు.భారత రాజ్యాంగ

నిర్మాత డా.అంబేద్కర్ విగ్రహాన్ని హుటాహుటిన అక్రమ కట్టడంలో ఉంచి దళితులకు రక్షణ కల్పించాలని నానా యాగీ చేసాడు.అక్కడికి వచ్చిన ప్రజలు అక్రమ దారుడు నిర్వాహకం చూసి నోరు వెళ్ళబెట్టారు.అక్రమ దారుడు అక్రమ నిర్మాణాన్ని కాపాడుకోవడానికి అంబేద్కర్ విగ్రహాన్ని పావుగా వాడుకోవడం చూసి సామాన్య ప్రజలు,మఠం అధికారులు అవాక్కయ్యారు.ఈ అక్రమ దారుడు వెనుక వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారని సామాన్య ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.పోలీసులు కూడా అధికార పార్టీ నాయకుల చేతుల్లో బందీలుగా మారి ఒక డిప్యూటీ కలెక్టర్ విన్నపాన్ని కూడా తుంగలో తొక్కి అక్రమ నిర్మాణం కూల్చివేత వైపు కన్నెత్తి చూడకపోవడం బాధాకరమని అన్నారు.

రైతు సంఘం రాష్ట్ర సభలకు తరలిరండి

చిత్తూరులో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- చిత్తూరు: వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసి, రైతు ఆత్మహత్యలకు కారణమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సమరశంఖం పూరించేలా నిర్వహించ నున్న ఎపి రైతు సంఘం 18వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.జనార్ధన్ పిలుపిచ్చారు.. శనివారం చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద, కార్యదర్శి మునిరత్నం నాయుడు, ట్రేడ్ యూనియన్ నేత నాగరాజు తో కలసి రాష్ట్ర మహా సభల పోస్టర్ ను ఆవిష్కరించారు..ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ, ఈనెల 8న రాజమండ్రి లో వేలాదిమంది రైతులతో మహా ప్రదర్శన,9,10 తేదీల్లో ప్రతినిధుల సభ నిర్వహించనున్నామని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా నుండి వందలాది మంది మహా సభల లో పాల్గొని రైతు సమస్యల్ని నినదించ పోతున్నారని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా రైతాంగానికి పలు హామీలు గుప్పించి నేడు రైతు వ్యతిరేక విధానాలను సాగిస్తున్నారని ఫలితంగా రైతు ఆత్మహత్యలు పరంపర సాగుతోందన్నారు .రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం నెలకు 500బిక్షం వేయడం తో ఎలా సాధ్యం అని, ప్రశ్నించారు,. రాష్ట్రంలో నీటి ప్రాజెక్టుల నిర్మాణం పట్టించుకోకుండా, పంటలకు గిట్టుబాటు చెల్లించక, చెక్కర, కర్మాగారలను, విజయ డెయిరీ ని మూసివేసిన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం ను పండగ ఎలా చేస్తారని ఎద్దేవా చేశారు. పాడి రైతులకు, పాలకు లీటర్‌కు 4 రూపాయలు ప్రోత్సాహకం , నీటి మూటలయ్యాయని పేర్కొన్నారు.కామధేను, గోకులం, వంటివి కరువయ్యాయని, తెలిపారు. తండ్రి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెడితే, నేడు తనయుడు సియం దానికి మంగళం పాడేందుకు, మీటర్ల ప్రాతిపదన తీసుకుని వచ్చారని పేర్కొన్నారు. ఇలాంటి రైతు వ్యతిరేక ప్రభుత్వాల్ని సాగనంపేందుకు మహాసభల లో కార్యాచరణ రూపొందించి బోతున్నామన్నారు. మహాసభల జయప్రదానికి తోడ్పాటునివ్వాలని పిలుపిచ్చారు.. ఈకార్యక్రమంలో రైతు సంఘం నేతలు, పద్మనాభం,రవి, గుణశేఖర్, గోపి నాథ్,చంద్ర ,రఘు, మణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టాలి

పల్లెల్లో పర్యటిస్తూ.. అందరినీ పలుకరిస్తూ..... గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం.

విశాలాంధ్ర – చంద్రగిరి: "పల్లెల్లో పర్యటిస్తూ కనిపించే ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యోగ క్షేమాలు అడగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పట్ల జనం సాను కూలత వ్యక్తం చేస్తున్నారు." చంద్రగిరి పంచాయతీ పరిధిలో శని వారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. గాండ్ల వీధి, చాకలి వీధి, విజయ నగర్ కాలనీలో పర్యటించారు. గ్రామ దేవతలకు పూజలు చేసిన తర్వాత గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ జాబితాను అందజేశారు. ఆ తర్వాత ప్రతి ఇంటా లబ్దిదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రతి వీధిలో స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించగా ప్రతి ఇంటా కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకుని మోహిత్ రెడ్డిని ఆదరిస్తామని మాట ఇచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మంచి పనులతో ఆయన కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మానికి అపూర్వ స్వాగతం లభించింది. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి గురించి హర్షిత్ రెడ్డి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించాలని కోరారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమా నంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరు పట్ల స్థానిక ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హర్షిత్ రెడ్డి మండల అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమ్మెపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గం

.. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ వి నరసింహారావు

చిత్తూరులో 24 గంటల దీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర- చిత్తూరు:రాష్ట్ర వ్యాప్తంగా న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం 26 సమ్మె చేస్తున్న ప్రభుత్వం దిగిరాకపోవడంతో 24 గంటల రిలే దీక్షలు శనివారం నుండి చిత్తూరు కలెక్టరేట్ వద్ద ప్రారంభమయ్యాయి.దీక్షలకు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు అధ్యక్షత వహించారు.ఈ దీక్షలను పూలమాలవేసి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ వి నరసింహారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో ఎప్పుడో లేనివిధంగా అంగన్వాడీల ఉద్యమంపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమ న్నారు. ఆగ మేఘాల మీద జీవో నెంబర్ 2 తీసుకువచ్చి సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయో గిస్తుండడం దుర్మార్గమన్నారు. ఇలాంటి బెదిరింపులకు అంగన్వాడి ఉద్యమం చాలా చూసిందని ఎస్మా లాంటివి ఎన్ని చట్టాలు తెచ్చిన ఉద్యమ ఆగదని సమస్యలు పరిష్కారం చేస్తేనే ఉద్యమం ఆగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రయోగాలు చేయడం మానేసి సమస్యలను పరిష్కారం చేసే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వైఖరి నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అంగనవాడి వాళ్లతో పాటు మున్సిపాలిటీ ,ఎస్ఎస్ఏ కార్మికులందరూ సమ్మె బాట పట్టారు.ఎన్నికలు దగ్గర్లో ఉన్న బెదిరింపులు పాల్పడుతున్నది. ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే పనులు అంగన్వాడీలు ఉంటారని హెచ్చరించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు నాగరాజు, సిఐటియు అంగన్వాడీల జిల్లా కార్యదర్శి షకీల, ఏఐటీయుసి అంగన్వాడిని నాయకురాలు ప్రభావతి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రన్, నాయకులు రమాదేవి,చంద్ర, గోపినాథ్, మణి తదితరుల పాటు చిత్తూరు ప్రాజెక్ట్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్ సీపీ గురుకులం ప్రిన్సిపాల్ సుప్రజకు డాక్టరేట్

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల ఆర్ సీపీ గురుకులం ప్రిన్సిపాల్ సుప్రజకు డాక్టరేట్ లభించింది. గణిత విభాగంలో 'ఫ్లూయడ్ డైనమిక్స్' అనే అంశంపై సుప్రజ జరిపిన పరిశోధనలకు అనంతపురానికి చెందిన జేఎన్టీయూ వారు ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేశారు. జేఎన్టీయూ స్నాతకోత్సవ సందర్భంగా గవర్నర్ వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా సుప్రజకు డాక్టరేట్ అందుకున్నారు. సుప్రజకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆమెను అభినందించారు.

సంక్రాంతి సంభరాలతో డైట్లో

సందడే సందడి

ఆకట్టుకున్న కోలాటాలు-బోనాలు

సాంప్రదాయ దుస్తువులతో హాజరైన అధికారులు, విద్యార్థులు

విశాలాంధ్ర – కార్వేటినగరం: సంక్రాంతి సంబరాలతో జిల్లావిద్యా శిక్షణా సంస్థ (డైట్) సందడే సందడిగా ఏర్పడి పండుగ వాతవ రణాన్ని తలపిం చింది. శనివారం సంక్రాంతిని పురస్కరించుకుని ముందస్తుగా సంభరాలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సంధ ర్భంగా ఛాత్రోపాధ్యాయులు డైట్ ఆవ రణాన్ని రంగు రంగుల రంగవ ల్లులతో సుందరంగా తీర్చిదిద్దారు.అలాగే తెలుగు సాంప్రదాయ ప్రకారం భోనాలు ఏర్పాటు చేసి షడ్రుచిలతో కూడిన వంటకాలు వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనం తరం డీఈ వొ(తిరుపతి) డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ ఈ సంభరాల్లో పాల్గొని అధ్యాపకులకు ఛాత్రోపాధ్యాయులకు ప్రసాదాలను పంచిపెట్టి ఆనందంగా గడిపారు. అందరు కలసి ఏర్పాటు చేసిన భోగిమంటలు పలువురిని ఆకట్టు కుంది.భోగిమంట చుట్టు అధ్యాప కులు కూడా ఛాత్రాపాద్యాయులతో కలసి గొబ్బిళ్ళు తట్టడం తెలుగు సాంప్ర దాయాన్ని తలపించింది. అనం తరం డైట్ ఆవరణంలో ఛాత్రోపాధ్యాయులు కోలాటాలు, కర్రబిళ్ల. కర్రసాము, నాలుగు స్తంబాల ఆట, గోళీలాట, బొంగ రాలు, వైకుంతపాళి వంటి ఆటలతో చూపరులను ఎంతో ఆకట్టుకున్నారు. అలాగే ఓ విద్యార్థిని ప్రిన్సిపాల్ కు శోది చెప్పడం ఆకట్టుకుంది. అదే విధంగా సంక్రాంతి సాంప్రదాయ ప్రకారం గోపూజ నిర్వహించారు. తెలుగు దనాన్ని ఉటిపడేలా తెలుగు, తమిళం చాతోపాద్యాయులు కలసి ఆడుకోవడం చూసిన ప్రిన్సిపాల్ ఇలాంటి అహల్లాదకరమైన వాతావరణంలో విధ్యనభ్యసించడం.

పిల్లలయొక్క అదృష్టమని కొనియాడారు. ఛాత్రోపాధ్యా యులు విద్యతోపాటు అన్నిరంగాల్లోను రాణిచాలంటే కార్వేటినగరం డైట్లోనే సాద్యమన్నారు. ఈ క్రమంలో భాగంగా సం క్రాంతి సంబరాలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న విశ్రాంతి సీనియర్ ఆధ్యాపకులు జయరామనాయుడుని ప్రిన్సిపాల్, అద్యాప కులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుబ్ర మణ్యం, అద్యాపకులు దేవప్రసాద్, చెంగల్రాజు, రెడ్డివెంకటరమణ, నాగరాజునాయక్, శ్రీనివాసులు, ప్రభాకర్, వ హమదఫీ, నిర్మల, సునీత,అనీత, అలాగే కార్యాలయ సిబ్బంది. పలువురు పాల్గొన్నారు.